మీ అరోగ్యాన్ని కాపాడుకోండి

మీ మనస్సాక్షిని అనుసరించండి

చట్టాన్ని అతిక్రమించకండి

మరింత సమాచారం కోసం

ఇస్తాంబుల్ కస్టోడియస్ గ్రూపు ప్రకటన

www.declarationofistanbul.org

ఒక మూత్రపిండం కొనాలని ఆలోచిస్తున్నారా?




మీరు తెలుసుకోవలసింది ఏమిటి...

పరిచయం

చివరి-దశ మూత్రపిండాల వ్యాధిగల అనేది అనేకమంది రోగులకు అవయవ మార్పిడి అనేది చికిత్సా వికల్పం. అవయవ మార్పిడి అనేది ఒక ఆధునిక ఆసుపత్రి వాతావరణంలో అనుభవజ్ఞులైన శస్త్రచికిత్సా నిపుణులు మరియు మూత్రపిండాల చికిత్సా నిపుణులతో కూడిన ఒక బృందం అవసరమైన ఒక సంక్లిష్టమైన శస్త్రచికిత్స. మూత్రపిండాల అవయవ మార్పిడులు మృత లేదా జీవించివున్న దాత నుండి వస్తాయి.

మృత దాత మూత్రపిండం యొక్క లభ్యత మరియు దానిని మీకు కేటాయించడం అనేవి మీరు నివాసం ఉంటున్న దేశంలోని నిర్దిష్ట ఆచరణలపై ఆధారపడి ఉంటాయి మరియు ఇక్కడ మరింత చర్చించబడవు.

జీవించివున్న మూత్రపిండం దాత సాధారణంగా ఒక దగ్గరి రక్తసంబంధీకులు అయివుంటారు. కొన్ని దేశాలలో చట్టపరమైన లేదా భావోద్వేగపరమైన సంబంధం (భార్య లేక భర్త, భాగస్వామి లేదా స్నేహితులు) అవయవ దానానికి అంగీకరించబడవచ్చు. ఈ కేసులలో ప్రతిదానిలో దానం ఇవ్వడం అనే చర్య ప్రేమ, విశ్వాసం మరియు ఒకరి గురించి ఒకరికిగల అతురతను ప్రదర్శించడానికి ఇష్టపూర్వకంగా చేయబడుతుంది. దాత మరియు గ్రహీత ఇద్దరూ, ఇద్దరిలో ప్రతి ఒక్కరి ప్రక్రియ విజయవంతం అవ్వాలని ఆకాక్షిస్తారు. ఈ అవయవ మార్పిడులు బహిరంగంగా మరియు చట్టబద్ధంగా నిర్వహించబడతాయి మరియు వైద్య, మానసిక మరియు సామాజిక దృష్టిలో ఫలితం గ్రహీత మరియు దాత ఇద్దరికీ సాధారణంగా శ్రేష్టంగా ఉంటుంది.

అయితే, జీవించివున్న దాత మూత్రపిండాలకు మరొక వనరు ఉన్నది. కొద్దరు ప్రజలు, తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో, తమ మూత్రపిండాలలో ఒకటి అమ్మాలని అనుకోవచ్చు. మూత్రపిండాల కొనుగోలు మరియు అమ్మటాన్ని "అవయవ మార్పిడి వాణిజ్య వ్యవహారం" అని అంటారు మరియు ఇది ప్రపంచవ్యాప్తంగా దాదాపు అన్ని దేశాలలో అక్రమంగా జరుగుతుంది. ఉరితీయబడిన ఖైదీల నుండి తీసుకున్న మూత్రపిండాలు కూడా కొన్నిసార్లు అమ్మబడ్డాయి.

మూత్రపిండాన్ని కొనడంలో ఉన్న కొన్ని చిక్కులను ఈ కరపత్రం చర్చిస్తుంది మరియు నిస్పృహ స్థితి వల్ల అయినా కూడా ఈ చర్య తీసుకోకుండా మిమ్మల్ని నిరుత్సాహపరచడానికి ఇది ఉద్దేశించబడింది.

అవయవ మార్పిడి వాణిజ్య వ్యవహారం మరియు పర్యటన అంటే అసలు ఏమిటి?

అవయవ మార్పిడి వాణిజ్య వ్యవహారంలో, గ్రహీత మరియు దాత మధ్య ప్రత్యక్షంగాగానీ లేదా అతి తరచుగా "సేవల" కోసం ఫీజు వసూలుచేసే మధ్యవర్తి లేదా బ్రోకర్ ద్వారా డబ్బు మార్పిడి లేదా ఇతర రూపంలో చెప్పుకోదగ్గ వస్తు ప్రయోజనం ఉంటుంది. దాత (వాస్తవానికి "అమ్మకందారు") కూడా, సాధారణంగా బ్రోకర్ కంటే చాలా తక్కువ, డబ్బు పొందుతారు. ఫలితంగా గ్రహీత వెచ్చించే డబ్బు మొత్తం చట్టపరమైన అవయవ మార్పిడిలో చెల్లించేదానికంటే ఎక్కువ ఉంటుంది. మీ వైద్య బీమా సాధారణంగా వాణిజ్యపరమైన అవయవ మార్పిడులను కవర్ చేయదు.

అవయవ మార్పిడి చేయించుకోవడానికి మీ నివాస దేశాన్ని వదలి వెళ్లడాన్ని సాధారణంగా "అవయవ మార్పిడి పర్యటన" అంటారు. అవయవ మార్పిడి చేసే వృత్తి నిపుణులలో అత్యధికులు ఈ ఆచరణను ఆమోదించరు మరియు మీరు అందుకునే సంరక్షణ స్థాయి మీరు మీ సొంత దేశంలో పొందే సంరక్షణ స్థాయి కంటే తక్కువ ఉంటుందని కూడా ఆందోళన చెందుతారు.

## అవయవ మార్పిడి వాణిజ్య వ్యవహారం ఎందుకు అక్రమమైనది?

అవయవ మార్పిడి వాణిజ్య వ్యవహారాన్ని ఆచరించటాన్ని ప్రత్యేకించి నిషేధించడానికి అనేక దేశాలలో చట్టాలు ఉన్నాయి. మీరు నివశించే దేశంలో ఇది అక్రమమైనది అయి ఉండే అవకాశాలు చాలా ఎక్కువ.

అవయవ మార్పిడి వాణిజ్య వ్యవహారం వలన మంచికంటే హాని ఎక్కువ ఉంటుంది. ఇది దాతలు మరియు గ్రహీతలు ఇద్దరినీ అనవసరమైన ప్రమాదాలకు గురిచేస్తుంది మరియు గ్రహీత సొంత దేశంలో మరియు మూత్రపిండం కొనడానికి వారు ప్రయాణం చేసే దేశం రెండింటిలో అవయవ దానం యొక్క ఆరోగ్యకరమైన అభివృద్ధిని కుంటుపరుస్తుంది.

**చెల్లింపు పొందిన దాతకు ఉన్న ప్రమాదాలు ఏమిటి? అవి చెల్లింపు చేయని దాతకు ఉండేవాటికంటే ఎక్కువ ఉంటాయా?**

మూత్రపిండం అమ్మడానికి సిద్ధపడేవారు సాధారణంగా పేదవారు మరియు నిస్సహాయులు అయివుంటారు వాణిజ్యపరమైన దాతలలో అత్యధికులు సమాజంలోని అణగారిన మరియు దుర్బల వర్గాల నుండి వస్తారని అనేక అధ్యయనాలు తెలియజేశాయి. వారు తరచూ, బాగా అభివృద్ధి చెందిన దేశాలకు చెందిన సంపన్నులు లేదా సాపేక్షంగా సంపన్నులైనవారికి అవయవం దానం చేసే తక్కువ బాగా అభివృద్ధి చెందిన దేశాల నివాసులకు అయివుంటారు. వారు ఆర్థిక దుస్థితి నుండి బయటపడాలనే మరియు తమ జీవన నాణ్యతను పెంచుకోవాలనే ఆశతో ఒక మూత్రపిండం అమ్మాలని అనుకుంటారు. అయితే తరచూ, వారు నిరాశకు గురి అవుతారు.

వాణిజ్యపరమైన దాతలు తరచూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటువారు అయి ఉండటం మాత్రమే కాకుండా, వారికి ఈ ప్రక్రియ స్వభావం అర్థం కాదు లేదా ఇందులో ఉన్న ప్రమాదావకాశాలను తెలియవు కాబట్టి వారు దోపిడీ కూడా చేయబడతారు. అదే సమయంలో వారు పరిస్థితుల వల్ల బలవంతంగా ఈ పనికి పూనుకోవచ్చు మరియు సంక్లిష్టమైన ఆరోగ్య సమాచారాన్ని దాచిపెట్టవచ్చు. తమ సొంత భద్రత వారికి అత్యధిక ప్రాధాన్యత కాకపోవచ్చు మరియు వారు అవయవం దానం చేయటం మంచిది కానప్పుడు వారు అలా చేయడానికి నిర్ణయించుకోవచ్చు. గ్రహీతకు కలిగే ప్రతికూల పరిణామాల గురించి వారికి పట్టదు.

చివరకు దాతలు పొందే డబ్బు మొత్తం గ్రహీత చెల్లించిన దానిలో సాధారణంగా కొద్ది శాతం అయివుంటుంది మరియు ఇది దాత ఆర్థిక సమస్యలను తీర్చదు. గ్రహీతల డబ్బులో అత్యధిక భాగం ఆసుపత్రులు, బ్రోకర్లు మరియు ఇతర మధ్యవర్తులకు పోతుంది. దాతల ఆదాయం మరింత తగ్గిపోవచ్చు, ఎందుకంటే వారు ఇకపై అంత కష్టపడి పనిచేయలేరు. డబ్బు చెల్లించబడిన దాతలు క్రుంగుబాటుకు లోను కావచ్చు మరియు వివాహ సంబంధమైన మరియు సామాజిక సమస్యలు పొందవచ్చు. వారికి మంచి ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉండకపోవచ్చు. అత్యధిక దాతలు ఇతరులు తమ మూత్రపిండం అమ్మకోవడానికి సిఫారసు చేయరు.

చట్టబద్ధంగా మూత్రపిండాల దానంలో ఉన్న దీర్ఘకాలిక సురక్షితత్వాన్ని పెద్ద మొత్తంలో రుజువులు నిరూపించాయి, కానీ డబ్బు కోసం అమ్ముకునే దాతల దీర్ఘకాలిక వైద్య పరిస్థితి గురించి డేటా ఏదీ అసలు లేదు. డబ్బు చెల్లించిని అవయవ దానంలో ఉండే అన్ని ప్రమాదావకాశాలతో పాటు వారి పేదరికం మరియు దుర్బలత్వం వలన కలిగే అదనపు ప్రమాదావకాశాలు వీరికి ఉంటాయని మనకు తెలుసు.

**డబ్బు కోసం అవయవ దానం చేసినవారి మూత్రపిండం గ్రహించినవారికి ఉండే అదనపు ప్రమాదాలు ఏమిటి?**

ఇది సాధారణంగా అక్రమమైనది కాబట్టి, డబ్బు కోసం అవయవ దానం చేసిన వారి నుండి జరిగే అవయవ మార్పిడులు అవయవ మార్పిడి చేయడానికి లైసెన్సు లేని మరియు అధికారిక వైద్య బోర్డులు గుర్తించని ఆసుపత్రులు లేదా క్లినిక్‌లలో తరచూ నిర్వహించబడతాయి. ఈ అసుపత్రులు అవి ఉన్న దేశంలో ఉండవలసిన శస్త్రచికిత్స మరియు వైద్య ప్రమాణాలను సంతృప్తిపరచకపోవచ్చు. ఫలితంగా, ఆపరేషన్‌కు సంబంధించిన మరియు ఆపరేషన్ తరువాత కలిగే వివిధ సమస్యలకు సంబంధించిన అధిక ప్రమాదావకాశం ఉంటుంది.

వాణిజ్యపరమైన అవయవ మార్పిడి తరువాత తీవ్రమైన మరియు కొన్నిసార్లు ప్రాణాంతకమైన ఇన్ఫెక్షన్లు కలిగే అధిక ప్రమాదావకాశం ఉంటుంది. దాత సరిగా స్క్రీన్ చేయబడి ఉండకపోవచ్చు లేదా తన వ్యక్తిగత ఆరోగ్య సమాచారాన్ని వెల్లడించకపోయి ఉండవచ్చు లేదా దాన్ని గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఆపరేషను రూము లేదా ఆసుపత్రి వార్డులో పరిశుభ్రత తక్కువ స్థాయి ఉండవచ్చు. అవయవాన్ని శరీరం తిరస్కరించకుండా ఇచ్చే మందులు రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తాయి కాబట్టి, అవయవ మార్పిడి పొందిన గ్రహీతలు ఇన్ఫెక్షన్లు పొందే మరియు వాటిని తమ సొంత దేశాలకు తీసుకువెళ్లి తమ కుటుంబాన్ని మరియు ఇతరులను ప్రమాదానికి గురిచేసే అధిక ప్రమాదావకాశం కలిగి ఉంటారు. అలాంటి ఇన్ఫెక్షన్లు అందుబాటులో ఉన్న యాంటిబయాటిక్ మందులు మరియు ఇతర చికిత్సలకు చాలా ఎక్కువ నిరోధకత కలిగివుండవచ్చు మరియు ప్రాణాంతకం కూడా కావచ్చు. శస్త్ర చికిత్స జరిగిన తరువాత త్వరగా దీర్ఘ సమయం విమానంలో ప్రయాణం చేయడం కూడా మంచిది కాదు మరియు ఇది ఇతర సమస్యలను కలిగించవచ్చు.

అవయవ మార్పిడి పర్యటనలతో సంబంధం ఉన్న ఆసుపత్రులు లేదా డాక్టర్లు అందించే వైద్య రికార్డులు దాదాపు ఎల్లప్పుడూ సరిపడిన స్థాయిలో ఉండవు. గ్రహీతకు తగిన పరిమాణాలు లేదా మోతాదులలో అవయవ మార్పిడి తరువాత ఇచ్చే సంక్లిష్ట మందులు ఇవ్వడం జరుగకపోవచ్చు. ఇది గ్రహీత ఇంటికి వచ్చిన తరువాత ఇచ్చే సంరక్షణకు అత్యంత ఇబ్బంది కలుగజేస్తుంది మరియు వారి ఫలితాన్ని తీవ్రంగా ప్రభావితం చేయగలదు.

చివరకు, మూత్రపిండం మార్పిడి చేయించుకోవడం వారికి సురక్షితమైనదని నిర్ధారించడానికి కొంతమంది గ్రహీతలు అసలు తగిన స్క్రీనింగ్ కూడా చేయించుకొని ఉండక పోవచ్చు. చాలా తీవ్రమైన పరిస్థితిలు (గుండె జబ్బు, దీర్ఘకాలిక ఇన్ఫెక్షన్లు మరియు కాన్సర్ లాంటివి) పరిగణనలోకి తీసుకోబడక పోవచ్చు:దీని వలన కూడా పరిణామాలు ప్రాణాంతకంగా ఉండగలవు.

**వాణిజ్యపరంగా మూత్రపిండం మార్పిడి పొందటం నైతికమైనదా?**

అవయవ మార్పిడి వాణిజ్య వ్యవహారం యొక్క వ్యవస్థను సరిగా నియంత్రిస్తే అప్పుడు దాత మరియు గ్రహీత ఇద్దరూ ప్రయోజనం పొందగలరని కొందమంది విశ్వసిస్తారు. ఇంతవరకు ఉన్న అనుభవం అసలు విషయం అది కాదని తెలుపుతున్నది. తప్పనిసరిగా, సంపన్నులచే పేదవారు దోపిడికి గురికావడం ఇందులో ఉంది. బలవంతానికి గురికావడం, వ్యవస్థీకృత నేరం మరియు మనుషులతో వ్యాపారం (అంతర్జాతీయ ఒప్పందంచే నిషేధించబడింది) అన్నీ జరిగాయి. వాణిజ్యపరమైన అవయవ మార్పిడి దాత మరియు గ్రహీత ఇద్దరి ఆరోగ్యానికి ప్రమాదం కలుగజేస్తుంది మరియు దీని వైద్యపరంగా మరియు నైతికంగా సమర్థించడం వీలుకాదు. పేదవారి అర్థిక స్థిర మనుగడ శరీర భాగాలను అమ్ముకోవడంపై ఆధారపడి ఉండకూడదు.

**వాణిజ్యపరమైన అవయవ మార్పిడిని ఆపడానికి ఏమి చేయబడుతున్నది?**

ఈ ఆచరణను నిర్మూలించడానికి అగ్రశ్రేణి వైద్య సంస్థలు మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులు ఒకటయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) వాజిజ్యపరమైన అవయవ మార్పిడిని గట్టిగా వ్యతిరేకిస్తున్నది.

అవయవ మార్పిడి పర్యటనతో సంబంధం ఉన్న ఆసుపత్రులను మూసివేయడం మరియు బ్రోకర్లను అరెస్టు చేయడం ద్వారా అనేక దేశాలు వాణిజ్యపరమైన అవయవ మార్పిడిని ఆపివేయడానికి చర్యలు తీసుకున్నాయి. శస్త్రచికిత్స తరువాత దాత మరియు గ్రహీత కూడా అరెస్టు చేయబడిన సందర్భాలు ఉన్నాయి.

**ఇస్తాన్‌బుల్ ప్రకటన**

అవయవాలతో వ్యాపారం మరియు అవయవ మార్పిడి పర్యటనను ఆపివేయడానికి వ్యూహాలను రూపొందించడానికి 2008 లో, ప్రపంచ వ్యాప్తంగాగల ప్రముఖ వైద్య నిపుణుల బృందం టర్కీలోని ఇస్తాన్‌బుల్‌లో సమావేశమైంది.

అవయవ మార్పిడి అవసరమైన అనేక రోగులు అనుభవిస్తున్న నిస్సహాయతను ఈ బృందం సరిగా అర్థం చేసుకుంది. దోపిడిని అంతమొందిస్తూ గ్రహీత మరియు దాత ఇద్దరి ఆరోగ్యాన్ని మరియు సంక్షేమాన్ని కాపాడే పద్ధతిలో ప్రపంచవ్యాప్తంగా మృత మరియు జీవిత దాతల నుండి అవయవ మార్పిడిని ప్రోత్సహించడానికి రూపొందించిన అనేక నియమాలు మరియు ప్రతిపాదనలను ఈ బృందం ముందుకు తెచ్చింది. వారు ఒక పాలసీ పత్రాన్ని రూపొందించారు, అది ఇస్తాన్‌బుల్ ప్రకటన.

2010 లో, అంతర్జాతీయంగా ఈ ప్రకటన నియమాలను ప్రోత్సహించడానికి ఇస్తాన్‌బుల్ కస్టోడియస్ ప్రకటన గ్రూపు (DICG) ఏర్పాటు చేయబడింది. ఈ DICG రెండు పెద్ద అంతర్జాతీయ వృత్తి నిపుణుల సంస్థలు, ది ట్రాన్స్‌ప్లాంటేషన్ సొసైటీ (The Transplantation Society (TTS)) మరియు ఇంటర్నేషనల్ సొసైటీ ఆఫ్ నెఫ్రాలజీ (International Society of Nephrology (ISN)) లచే ప్రాయోజితం చేయబడింది. ఇస్తాన్‌బుల్ ప్రకటనను 80 కి పైగా అంతర్జాతీయ వృత్తి నిపుణుల సొసైటీలు మరియు ప్రభుత్వాలు ఇప్పటికే ఎండార్స్ చేశాయి.

ఇస్తాన్‌బుల్ ప్రకటన గురించి మరింత సమాచారం ఇక్కడ లభించగలదు
www.declarationofistanbul.org